JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి | సోమవారం 16-02-2026
Medchal - Malkajgiri | Monday 16-02-2026
Follow: jayabherinews
సంపుటి : 02 | సంచిక : 261
పేజీలు : 8 | వెల : 5
Vol. 02 | Issue 261 | Pages : 8 | ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com





# భారత్ దెబ్బ.. పాక్ అబ్బా!

*భారీ హైప్‌తో మొదలైన భారత్ - పాక్ మ్యాచ్ వన్ సైడ్‌గా జరిగింది. టీమిండియా బౌలింగ్ విభాగం ముందు పాకిస్తాన్ బ్యాటర్లు చేతులెత్తేయడంతో టీమిండియా ఘన విజయం సాధించింది. కొలంబో వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో సల్మాన్ అలీ అఘా టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. తొలుత భారత్ బ్యాటింగ్‌కి రాగా.. ఇషాన్ కిషన్ విధ్వంసంతో భారత్ 175/6 భారీ స్కోర్ చేసింది. 176 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాక్ 114 పరుగులకు ఆలౌట్ అయింది.*

- **టీ20 వరల్డ్‌కప్‌లో కొనసాగిన భారత్ ఆధిపత్యం**
- **ఇషాన్ కిషన్ విధ్వంసంతో భారత్ 175/6 భారీ స్కోర్**
- **పాకిస్తాన్ 18 ఓవర్లలో 114 పరుగులకే ఆలౌట్**
- **కొలంబోలో భారత జట్టు ఘన విజయం**

**జయభేరి, హైదరాబాద్ :**

ఐసీసీ టీ20 వరల్డ్‌కప్‌లో పాకిస్తాన్‌పై భారత్ విజయాల పరంపరం కొనసాగుతోంది. కొలంబో వేదికగా జరిగిన భారత్ పాక్ గ్రూప్ మ్యాచ్‌లో టీమిండియా ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా ప్లేయర్లు పూర్తి ఆధిపత్యం ప్రదర్శించగా.. పాకిస్తాన్ కనీసం పోటీ కూడా ఇవ్వలేకపోయింది. టీమిండియా నిర్దేశించిన 176 పరుగుల లక్ష్యం ముందు తేలిపోయిన పాక్ కేవలం 114 పరుగులకే ఆలౌట్ అయింది. కొలంబోలోని ఆర్. ప్రేమదాస్ క్రికెట్ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్తాన్

...మిగతాది 2 లో

# శివోహం..హరోహం..

## శివనామ స్మరణతో మార్మోగిన ఆలయాలు



- **ఉపవాస దీక్షతో జాగారం**
- **శ్రీశైలం బ్రహ్మోత్సవాల్లో భాగంగా భక్తులు**

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 15:**

మహా శివరాత్రి సందర్భంగా రాష్ట్రంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడా యి. ఆదివారం ఉదయాన్నే ఆలయాల కు చేరుకున్న భక్తులు 'శివోహం.. హరోహం' అంటూ ముక్కంటిని భక్తిశ్రద్ధలతో పూజించి జాగరణ చేశారు. ఆయా ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన సాం స్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. వేములవాడ రాజన్న అనుబంధ భీమేశ్వరాలయానికి లక్షల మంది భక్తులు తరలివచ్చారు. ప్రభుత్వం తరపున విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ భీమేశ్వరస్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. రాత్రి 11:30 గంటలకు లింగోద్భవకాలంలో ఆలయ ఇన్‌చార్జి స్థానాచార్యులు ఎన్ ఉమేశ్ ఆధ్వర్యంలో 11 మంది రుత్వికులతో మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. శ్రీశైలం బ్రహ్మోత్సవాల్లో భాగంగా భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని మల్లికార్జునస్వామి, అమ్మవార్లను దర్శించుకొన్నా రు. ప్రభోత్సవం సందర్భంగా కళారూపాలు ప్రదర్శించారు. లింగోద్భకాల మహారుద్రాభిషేకం,

...మిగతాది 2 లో

# రెండోసారి కమలం చేజారిన ఇందూరు పీఠం



నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పీఠం భారతీయ జనతా పార్టీకి అందని ద్రాక్షలా మారింది. వరుసగా రెండుసార్లు సింగల్ లార్జెస్ట్ పార్టీగా ఆవిర్భవించినప్పటికీ పీఠం మాత్రం దక్కకపోవటం చర్చనీయాంశంగా మారింది. ఉత్కంఠ భరితంగా సాగిన పోరులో చివరికి ఇందూరు మేయర్ పీఠం హస్తగతం అయింది. ఎంఐఎంతో కలిసి కాంగ్రెస్ పార్టీ మేయర్ పీఠాన్ని దక్కించుకుంది.

- **మజ్లిస్‌తో కలిసి మేజిక్ ఫిగర్..!**
- **హోరా హోరీగా సాగిన ఈ ప్రక్రియలో చివరికి మేయర్ పీఠం హస్తగతం అయింది**
- **మరోసారి మేయర్ పీఠం బీజేపీ చేజారింది**
- **టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ ఈ విషయంలో కసరత్తు**

**జయభేరి, నిజామాబాద్ :**

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పీఠం భారతీయ జనతా పార్టీకి అందని ద్రాక్షలా మారింది. వరుసగా రెండు సార్లు సింగల్ లార్జెస్ట్ పార్టీగా ఆవిర్భవించినప్పటికీ పీఠం మాత్రం దక్కకపోవటం చర్చనీయాంశంగా మారింది. ఉత్కంఠ భరితంగా సాగిన పోరులో చివరికి ఇందూరు మేయర్ పీఠం హస్తగతం అయింది. ఎంఐఎంతో కలిసి కాంగ్రెస్ పార్టీ మేయర్ పీఠాన్ని దక్కించుకుంది. అధికారికంగా ప్రకటన రావడమే మిగిలింది. అయితే ఈ ఎన్నిక ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. కాంగ్రెస్ - బీజేపీ మధ్య నువ్వా నేనా అన్నట్లు సాగిన ఈ పోరులో చివరికి అధికార కాంగ్రెస్ పై చేయి సాధించింది. ఆ పార్టీ నుండి మేయర్ అభ్యర్థి ఎవరు అనేది ఇపుడు కీలంగా మారింది. నిజామాబాద్ మున్సి1పల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ బీజేపీ మధ్య పోరు కాక రేపింది. హోరాహోరీగా సాగిన ఈ ప్రక్రియలో చివరికి మేయర్ పీఠం హస్తగతం అయింది. మరోసారి మేయర్ పీఠం బీజేపీ చేజారింది. నేడు మేయర్ ఎన్నిక అధికారికంగా జరగనున్న నేపధ్యంలో రెండూ పార్టీల బాలా బలాల విషయంలో ఇప్పటికే స్పష్టత వచ్చింది.

...మిగతాది 2 లో



# రాష్ట్రంలో ప్రతి తండా అభివృద్ధి చేస్తాం

**నల్లమల అటవీ ప్రాంతంలో బంజారాల ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ పుణ్యక్షేత్రాన్ని నిర్మిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. వచ్చే ఏడాది సేవాలాల్ జయంతి ఉత్సవాలను అక్కడే నిర్వహించుకునేలా, గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా అత్యద్భుతంగా పుణ్యక్షేత్రాన్ని నిర్మిస్తామని అన్నారు.**

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 15:**

ఆదివాసీలకు ఆదిలాబాద్‌లో నాగోబా దేవాలయం, మేడారంలో సమ్మక్క సారలమ్మ పుణ్యక్షేత్రం ఉన్నట్టుగా బంజారాలకు ప్రత్యేక క్షేత్రం లేదని పేర్కొన్నారు. అందుకోసం నల్లమల అటవీ ప్రాంతంలో 20 ఎకరాల భూమిని ఇప్పటికే కేటాయించినందున, అక్కడ బంజారాల సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా ప్రపంచంలోనే బ్రహ్మాండమైన పుణ్యక్షేత్రంగా, గొప్ప పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బంజారా భవన్‌లో జరిగిన సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీ బలరాం నాయక్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణలోని అన్ని తండాలు, గూడాలకు తప్పనిసరిగా బీటీ రోడ్డు ఉండాలని, అందుకోసం స్పష్టమైన ప్రణాళికలు

...మిగతాది 2 లో

# స్టార్టప్ల కోసం రూ.10 వేల ట్లు

- **అసలు స్టార్టప్ ఇండియా 2.0 ఎలా పనిచేస్తుంది?**

**జయభేరి, న్యూఢిల్లీ:**



టెక్నాలజీని ఉపయోగించి కొత్త స్టార్టప్‌లు ప్రారంభించే కంపెనీలు మూలధనాన్ని అందించడం, వెంచర్ క్యాపిటల్ బేస్‌ను బలపరచే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం స్టార్టప్ ఇండియా ఫండ్ ఆఫ్ ఫండ్స్ 2.0 అనే కొత్త స్కీమ్‌ను తీసుకొచ్చింది. తయారీ రంగం, కొత్త టెక్నాలజీలలో పనిచేస్తున్న ప్రారంభ దశ స్టార్టప్‌లను ముందుకు తీసుకెళ్లేందుకు ఈ పథకం ఎంతగానో సహాయపడుతుంది. ఈ నేపథ్యంలో దేశంలోని స్టార్టప్‌లను ప్రోత్సహించే ఉద్దేశంతో తాజాగా కేంద్ర ప్రభుత్వం ఈ పథకం కింద 10 వేల కోట్లతో స్పెషల్ ఫండ్స్‌ను రిలీజ్ చేసింది. ఈ మేరకు ప్రధాని మోదీ సంబంధిత ఫైళ్లపై సంతకం కూడా చేసినట్లు తెలుస్తోంది.


**అసలు స్టార్టప్ ఇండియా 2.0 ఎలా పనిచేస్తుంది?**

ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ స్టార్టప్ ఇండియా 2.0 అనేది డీప్ టెక్, తయారీ రంగం, కొత్త టెక్నాలజీలలో స్టార్టప్‌లు స్టార్ట్ చేసే వారికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంది. అలాగే ఎక్కువ కాలంపాటు క్యాపిటల్ ఫండ్ అవసరమైన మాన్యుఫాక్చరింగ్ సెక్టార్‌లోని స్టార్టప్‌లకు కూడా ఇది ఎక్కువ సపోర్ట్ ఇస్తుంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చాలా స్టార్టప్‌లు ప్రారంభం దశలోనే ఫెయిల్ అవుతున్నాయి కాబట్టి వాటికి ప్రోత్సాహకం అందించేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అయితే ఈ స్టార్టప్ ఇండియా అనేది నేరుగా స్టార్టప్‌లలో పెట్టుబడి పెట్టకుండా, ఇతర వెంచర్ క్యాపిటల్ లేదా ప్రైవేట్ ఈక్విటీ ఫండ్స్ ద్వారా పెట్టుబడు పెడుతుంది. ఇలా చేయడం ద్వారా పెట్టుబడిలో రిస్క్ తక్కువగా ఉంటుంది.

...మిగతాది 2 లో

# తన సతీమణి భువనేశ్వరికి సీఎం అభినందనలు

**జయభేరి, విజయవాడ, ఫిబ్రవరి 15 :**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన సతీమణి నారా భువనేశ్వరికి అభినందనలు తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ స్థాపించి నేటికి 29 ఏళ్లు పూర్తి చేసుకుని... 30వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ ట్రస్టుకు మేనేజింగ్ ట్రస్టీగా భువనేశ్వరికి, ఆమె బృందానికి చంద్రబాబు అభినందనలు తెలియజేశారు.

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## చేజారిన ఇందూరు పీఠం

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో మొత్తం 60 డివిజన్ లు ఉండగా బీజేపీ 28 స్థానాల్లో గెలుపొంది సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించింది. బీజేపీకి మరో మూడు ఎక్స్ అఫిషియో స్థానాలు ఉన్నాయి. నిజామాబాద్ ఎంపీ అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఓట్లతో కలిపి బీజేపీ సంఖ్య 31కి చేరింది. కానీ బీజేపీ కంటే రెండు ఓట్లు కాంగ్రెస్ పార్టీకి ఎక్కువగా ఉన్నాయి. కాంగ్రెస్ సంఖ్యను పరిశీలిస్తే కాంగ్రెస్ పార్టీ స్వతహాగా గెలిచిన స్థానాలు 17 కాగా, ఎంఐఎం గెలిచిన 14 స్థానాలు తన ఖాతాలో కలుపుకుంది. బీఆర్ఎస్ నుండి గెలిచిన ఏకైక అభ్యర్థి కూడా కాంగ్రెస్ శిబిరంలో చేరారు. దీనికి తోడు కాంగ్రెస్ పార్టీకి రెండు ఎక్స్ అఫీషియో ఓట్లు ఉన్నాయి. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్సీగా, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిలు ఎక్స్ అఫీషియో ఓటర్లుగా ఉన్నారు. అంటే కాంగ్రెస్ పార్టీ మొత్తం సంఖ్య 34 కు చేరింది. మేజిక్ ఫిగర్ దాటి, మేయర్ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధం అయింది. ఇప్పటికే కాంగ్రెస్ - ఎంఐఎం, బీఆర్ఎస్ అభ్యర్థులు హైదరాబాద్ క్యాంపులో ఉన్నారు. సోమవారం నేరుగా మేయర్ ఓటింగ్ కోసం మున్సిపల్ కార్యాలయానికి చేరుకుంటారని తెలుస్తోంది. అయితే కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి విషయంలో మంతనాలు కొనసాగుతున్నాయి. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ ఈ విషయంలో కసరత్తు చేస్తున్నారు. సామాజిక వర్గాల సమీకరణలు లెక్కిస్తున్నారు. ప్రధానంగా నాలుగు పేర్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం. మున్నూరు కాపు సామాజికవర్గం నుండి పంచరెడ్డి లలిత, గౌడ సామాజికవర్గం నుండి పూజిత గౌడ్ లతో పాటు మరో ఇద్దరు అరుంధతి, ఉమారాణి పేర్లను పరిశీలిస్తున్నారు. ఇదిలా ఉంటే వరుసగా రెండు సార్లు బీజేపీ పార్టీకి మేయర్ పదవి దక్కినట్లే దక్కి చేజారిపోవటం చర్చనీయాంశంగా మారింది. గత మున్సిపల్ ఎన్నికల్లో కూడా బీజేపీకి 28 సీట్లు దక్కగా, అప్పుడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ - ఎంఐఎంతో కలిసి మేయర్ పీఠాన్ని దక్కించుకోగా, ఈసారి కాంగ్రెస్ పార్టీ అదే ఫార్ములాతో మేయర్ స్థానాన్ని కైవసం చేసుకుంది. దీంతో నిజామాబాద్ కార్పొరేషన్ మేయర్ పీఠం బీజేపీకి అందని ద్రాక్షలా మారింది. ఆ పార్టీకి 28 సీట్ల ఫిగర్ అచ్చి రావడం లేదా అనే చర్చ నడుస్తుంది. కాకపోతే వరుసగా రెండు పర్యాయాలు ఆ పార్టీకి 28 సీట్లే రావడమేంటి?, రెండు సార్లు సేమ్ సీన్ రిపీట్ అవ్వడమేంటి అని చర్చించుకుంటున్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేసిన మిగతా అన్ని రాజకీయ పార్టీల కన్నా సింగిల్ లార్జెస్ట్ పార్టీగా నిలిచినా అధికారం దక్కకపోవడం పట్ల బీజేపీ తీవ్రంగా మదన పడుతుంది. ఇందులో భాగంగానే ఎంఐఎం తో కలిసి ఇతర పార్టీలు రెండు సార్లు మేయర్ పీఠం దక్కించుకోవడంపై ఎంపీ అరవింద్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు తిరస్కరించిన పార్టీలు మేయర్ పదవులను గద్దల్లా తన్నుకుపోతున్నాయని ధర్మపురి మండిపడ్డారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని దిగజారుతున్నారని ఆరోపించారు. ఒక్క స్థానంలో గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థిని పోలీసులతో కాంగ్రెస్ పార్టీ కిడ్నాప్ చేయించిందని సంచలన వీడియోను సోషల్ మీడియా ఎక్స్ లో పోస్టు చేశారు. దానిని కాంగ్రెస్ పార్టీ ఖండించింది. మొత్తం మీద నిజామాబాద్ మేయర్ పీఠం మరోసారి బీజేపీ చేజారిపోయింది. పీఠం దక్కినట్లే దక్కి రెండు సార్లు మిస్ అవడం కాషాయదళం జీర్ణించుకోలేక పోతుంది.

## భారత్ దెబ్బ.. పాక్ అబ్బా!

జట్టు కెప్టెన్ బౌలింగ్ ఎంచుకుని, భారత్‌ను బ్యాటింగ్‌కి ఆహ్వానించాడు. అభిషేక్ శర్మను డకౌట్ చేసి సక్సెస్ అయిన పాక్.. ఆ తర్వాత ఇషాన్ కిషన్ విధ్వంసం ముందు తట్టుకోలేకపోయింది. ఇషాన్ కిషన్ పవర్‌ఫుల్ షాట్స్‌తో పాక్ బౌలర్లను చితకబాదాడు. ఆఖర్లో రింకూ సింగ్, శివమ్ దూబే బౌండరీలు బాదడంతో టీమిండియా ఏడు వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది. 176 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్తాన్‌ను భారత బౌలర్లు ఆరంభంలోనే దెబ్బ తీశారు. తొలి ఓవర్‌లోనే షాహిబ్‌జాదా ఫర్హాన్‌ను హార్దిక్ పాండ్యా పెవిలియన్‌కు పంపి ఓవర్‌ని మేడిన్ చేశాడు. ఆ తర్వాత ఓవర్‌లో జస్ప్రీత్ బుమ్రా రెండు వికెట్లు తీసి పాక్ టాప్ ఆర్డర్‌ను కుప్పకూల్చాడు. ఇక పవర్ ప్లేలోనే బాబర్ ఆజామ్‌ను అక్షర్ పటేల్ బౌల్డ్ చేయడంతో పాక్ 4.5 ఓవర్లలో కేవలం 34 పరుగులకే నాలుగు కీలక వికెట్లు కోల్పోయింది. పాక్ టాప్ ఆర్డర్ కుప్పకూలిన తర్వాత ఆ జట్టు కీపర్ ఉస్మాన్ ఖాన్ అభిమానుల్లో ఆశలు రేకెత్తించాడు. టీమిండియా బౌలర్లపై ఆధిపత్యం ప్రదర్శిస్తూ స్కోర్ బోర్డును ముందుకు తీసుకెళ్లాడు. హాఫ్ సెంచరీకి దగ్గరగా వెళ్తున్న సమయంలో అక్షర్ పటేల్ బౌలింగ్‌లో షాట్‌కి ప్రయత్నించి క్లీన్ బౌల్డ్ అయ్యాడు. 34 బంతుల్లో ఆరు ఫోర్లు, 1 సిక్సర్‌తో 44 పరుగులు చేశాడు.

73 పరుగుల వద్ద ఉస్మాన్ ఖాన్ అవుటవ్వగా.. ఆ వెంటనే ఐదు పరుగుల తేడాతో మరో రెండు వికెట్లను పాక్ కోల్పోయింది. మొహమ్మద్ నవాజ్, షాదాబ్ ఖాన్ వెంటవెంటనే పెవిలియన్‌కు వెళ్లారు. దాంతో పాకిస్తాన్ 78 పరుగులకు 7 వికెట్లు కోల్పోయింది. ఇక ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు పెద్దగా రాణించలేకపోవడంతో పాకిస్తాన్ 18 ఓవర్లలో 114 పరుగులకే ఆలౌట్ అయింది. టీమిండియా బౌలర్లలో హార్దిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి తలో రెండు వికెట్లు తీయగా.. కుల్దీప్ యాదవ్, తిలక్ వర్మ చెరో వికెట్ దక్కించుకున్నారు.

## తన సతీమణి భువనేశ్వరికి సీఎం అభినందనలు

ఈ మేరకు సీఎం చంద్రబాబు నాయుడు ఎక్స్‌లో పోస్టు చేశారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం నిరంతరం పరితపించిన మహనీయుడు, అధికారం అంటే పేదల సేవ అని భావించిన నాయకుడు నందమూరి తారక రామారావు ఆశయాలను, సేవలను కొనసాగించేలా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ప్రస్థానం సాగుతోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ స్థాపించి నేటికి 29 సంవత్సరాలు పూర్తి చేసుకుని 30వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా శుభకాంక్షలు తెలిపారు.

ప్రజా సేవకు నిజమైన అర్థాన్ని ఇచ్చిన, సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని భావించిన ఆయన బాటలోనే ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ సేవలు కొనసాగిస్తుందని తెలిపారు. విద్య, వైద్యం, రక్తదానం, విపత్తుల్లో సాయం వంటి కార్యక్రమాలతో ట్రస్ట్ సమాజంలో తిరుగులేని ముద్ర వేసిందని చంద్రబాబు పేర్కొన్నారు. తలసీమియా వ్యాధిగ్రస్త చిన్నారులకు నిరంతర సేవలు అందించడంలో ఎన్టీఆర్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అసామాన్యం అని సీఎం చంద్రబాబు కొనియాడారు.

మహిళా సాధికారతలో, జీవనోపాధి కల్పనలో కూడా ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు అందిస్తుందని తెలిపారు. ప్రజలకు, కష్టాల్లో ఉన్నవారికి మరింత చేరువయ్యేలా ట్రస్ట్ సేవలను విస్తరిస్తూ, అత్యంత సమర్థవంతమైన సేవలను ఇచ్చే సంస్థగా ట్రస్ట్‌ను నడుపుతున్న...ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరికి, వారి బృందానికి అభినందనలు అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ట్రస్ట్ కార్యక్రమాలకు వివిధ రూపాల్లో సహకారం అందిస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఇలాగే కొనసాగుతూ కోట్ల మందికి అండగా నిలవాలని చంద్రబాబు ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ పతనానికి ఎమ్మెల్యే సంజయే కారణం

✍ జయభేరి, కరీంనగర్ :

కురు సామ్రాజ్య పతనానికి శకుని ఏ విధంగా కుట్రపూరితంగా దోహదపడ్డాడో.. జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ పతనానికి.. ఎమ్మెల్యే సంజయ్ కారకుడు అయ్యాడని మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆరోపించారు. జగిత్యాలలో 40 స్థానాలు గెలుస్తామనుకుంటే.. 2022 స్థానాలకి పరిమితమైంది. ఇప్పటికైనా మాకు స్వేచ్ఛ ఇవ్వండని కాంగ్రెస్ పార్టీ అధిష్టానికి వేడుకుంటున్నానని అన్నారు.

# ఎప్పుడు ప్రమాణ స్వీకారం చేస్తారు?

- భారత్ నుంచి ఎవరు హాజరవుతున్నారంటే..?
- బంగ్లాదేశ్ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన తర్వాత, బిఎన్‌పి చైర్‌పర్సన్ తారిఖ్ రెహమాన్ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆయన ప్రమాణ స్వీకార కార్యక్రమం నేడు మంగళవారం ఢాకాలో జరగనుంది. ఘనంగా నిర్వహిస్తున్న ప్రమాణస్వీకారోత్సవానికి భారత ప్రధాని మంత్రికి కూడా ఆహ్వానం పంపించారు తారిఖ్ రెహమాన్.



బంగ్లాదేశ్ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన తర్వాత, బిఎన్‌పి చైర్‌పర్సన్ తారిఖ్ రెహమాన్ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆయన ప్రమాణ స్వీకార కార్యక్రమం మంగళవారం (ఫిబ్రవరి 17, 2025) ఢాకాలో జరగనుంది. ఘనంగా నిర్వహిస్తున్న ప్రమాణ స్వీకారోత్సవానికి భారత ప్రధాని మంత్రికి కూడా ఆహ్వానం పంపించారు తారిఖ్ రెహమాన్. అయితే భారతదేశం తరపున లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఈ కార్యక్రమానికి హాజరవుతారు. కాగా, ఫిబ్రవరి 17న ప్రధాని మోదీ ముంబైలో ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. ఈ నేపథ్యంలోనే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఈ కార్యక్రమానికి హాజరవుతున్నట్లు సమాచారం. బంగ్లాదేశ్ అధ్యక్షుడు మొహమ్మద్ షాబుద్దీన్ ఫిబ్రవరి 17న జాతీయ పార్లమెంట్ కాంప్లెక్స్‌లోని సౌత్ ప్లాజాలో బిఎన్‌పి చైర్మన్ తారిక్ రెహమాన్ కొత్త మంత్రివర్గంతో ప్రమాణ స్వీకారం చేయిస్తారని అధికారులు తెలిపారు.

ఈ వేడుకలో ఆసక్తికరమైన అంశం ఏమిటంటే ఇది జాతీయ పార్లమెంట్ కాంప్లెక్స్‌లోని సౌత్ ప్లాజాలో జరుగుతోంది. అయితే ఇప్పటివరకు రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకార కార్యక్రమాలు జరిగాయి.

పదవీచ్యుత ప్రధానమంత్రి షేక్ హసీనా,యు ఆమె అవామీ లీగ్ పార్టీని బహిష్కరించిన తర్వాత భారత దేశంతో సంబంధాలను పునరుద్ధరించుకోవాలనే కోరికను బంగ్లాదేశ్ వ్యక్తం చేసింది. పరస్పర ప్రయోజనం కోసం రెండు దేశాలు కలిసి పనిచేయాలని బిఎన్‌పి చైర్‌పర్సన్ తారిక్ రెహమాన్ సలహాదారు హుమాయున్ కబీర్ అన్నారు. బిఎన్‌పి అఖండ విజయం తర్వాత బంగ్లాదేశ్‌లో మారిన రాజకీయ వాస్తవికతను అంగీకరించడం ఇప్పుడు భారతదేశ బాధ్యత అని ఆయన చెప్పారు. హుమాయున్ కబీర్ మాట్లాడుతూ, "షేక్ హసీనా, అవామీ లీగ్ నేటి బంగ్లాదేశ్‌లో లేవు. ప్రజలు స్పష్టంగా బిఎన్‌పికి అనుకూలంగా ఓటు వేశారు." అని ఆయన తెలిపారు. ఆగస్టు 2024 తిరుగుబాటు తర్వాత భారతదేశానికి పారిపోయిన హసీనాను ఉగ్రవాదిగా ముద్రవేసి, 1,500 మందికి పైగా మరణాలకు ఆమె కారణమని ఆరోపించారు. బంగ్లాదేశ్ స్థిరత్వాన్ని దెబ్బతీసేందుకు షేక్ హసీనాతోపాటు ఇతర అవామీ లీగ్ నాయకులు తమ భూభాగాన్ని ఉపయోగించుకోవడానికి భారత ప్రభుత్వాన్ని అనుమతించవద్దని ఆయన కోరారు. "బంగ్లాదేశ్ సార్వభౌమత్వాన్ని దెబ్బతీసే ఏ కార్యకలాపాలలోనూ భారతదేశాన్ని భాగస్వామిగా చూడకూడదు. ఈ సమస్య పరిష్కారమైన తర్వాత, సాధారణ దౌత్య సహకారం తిరిగి ప్రారంభమవుతుంది. మనం పొరుగు దేశాలం, పరస్పర ప్రయోజనం కోసం కలిసి పనిచేయాలి" అని తారిక్ రెహమాన్ సలహాదారు హుమాయున్ కబీర్ అన్నారు.

## ప్రతి తండా అభివృద్ధి చేస్తాం

రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కనెక్టివిటీ కోసం బీటీ రోడ్డుతో పాటు ప్రతి గ్రామ పంచాయతీలో పాఠశాల, పంచాయతీ భవనం ఉండాలని చెప్పారు. "మానవజాతి శాంతి మార్గంలో, చెడును విడిచి, భక్తితో సన్మార్గంలో నడవాలని బోధించిన సంత్ సేవాలాల్ దేశంలో 15 కోట్ల మంది గిరిజనులకు ఆదర్శప్రాయంగా నిలిచారు. అలాంటి మహనీయుని జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం ప్రభుత్వ బాధ్యత.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో, పునర్నిర్మాణంలో లంబాడా సోదరుల పాత్ర ఎవరూ మరువలేనిది. వారికి సంక్షేమం, అభివృద్ధి, ప్రభుత్వంలో సముచిత స్థానం, గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ఉంది. 2006 నుంచి ఇప్పటివరకు ప్రతి సందర్భంలోనూ లంబాడా సోదరులు నాకు అండగా నిలబడ్డారు. ప్రతి తండాలో పాఠశాల భవనం, పంచాయతీ భవన నిర్మాణానికి స్పష్టమైన ప్రణాళిక సిద్ధం చేయాలి. తాగడానికి మంచినీరు, కరెంట్ అందించాలి. అటవీ ప్రాంతాల్లో ఉండే సమస్యలను దృష్టిలో ఉంచుకుని కరెంట్ లేని చోట సోలార్ పంపు సెట్లను ఏర్పాటు చేస్తూ గిరిజనులకు ప్రాధాన్యతనిస్తున్నాం. ఈ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుంది. నిరుపేదలకు పంచడానికి ప్రభుత్వం వద్ద భూములు లేవు. చదువు లేని కారణంగా చాలా మంది పేదరికంలో మగ్గుతున్నారు. అందుకే నిరుపేదలు చదువుకోవడానికి కావలసిన అన్ని వసతులు, సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుంది. నిర్దిష్టమైన ప్రణాళికలతో కష్టపడి చదువుకుని అవకాశాలను అందిపుచ్చుకోవాలి" అని ముఖ్యమంత్రి ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ విగ్రహానికి ముఖ్యమంత్రి పుష్పాంజలి ఘటించారు. అంతకుముందు బంజారాలు ప్రదర్శించిన ఉత్పత్తులను పరిశీలించారు.

## శివోహం..

రాత్రి 12 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం కనుల పం డువగా నిర్వహించారు. హనుమకొండలోని వేయిస్తంభాలగుడి, మడికొండలో ని మెట్టుగుట్ట, ఐనవోలు మల్లికార్జునస్వామి, వరంగల్ కాశీబుగ్గలోని కాశీవిశ్వేశ్వరాలయం, కోటిలింగాలు, ఖిలావరంగల్‌లోని రామలింగేశ్వరాలయం, శివనామస్మరణతో మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఏడుపాయల గుట్టలు మార్మోగాయి.

## కారుకు ఆశించిన ఫలితాలు రాలేదేందుకు

# ఓవర్ కాన్ఫిడెన్స్




- అధికార పార్టీని తక్కువ అంచనా వేయడం
- పార్టీ ఎమ్మెల్యేలున్న దగ్గర కుడా నిరాశే

✍ జయభేరి, హైదరాబాద్ :

రాష్ట్ర మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ప్రధాన ప్రతిపక్షం బిఆర్ఎస్ పార్టీకీ ఆశించిన ఫలితాలు రాలేదు.అయితే వార్డులు సాధించి తన పట్టును నిలుపుకుంది. నిజానికి మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతుందని అంతా భావించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, పార్లమెంటు ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత గులాబీ పార్టీ కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లోను ఓడిపోయింది.ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో పర్వాలేదనిపించింది.మున్సిపల్ ఎన్నికలు పార్టీ గుర్తుపై జరిగిన ఎన్నికలు కావడంతో బీఆర్ఎస్ అధిష్టానం మెజార్టీ స్థానాలను గెలుచుకోవాలని భావించింది. అయితే మున్సిపల్ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్ నేతలు,క్యాడర్ ను నిరాశకు గురి చేశాయనే చర్చ జరుగుతోంది. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ రావడం కంటే ముందే బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశాలు నిర్వహించింది. కేటీఆర్, హరీష్ రావు ఉమ్మడి జిల్లాల వారీగా పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమై ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. మున్సిపాలిటీలతో పాటు కార్పోరేషన్లకు మాజీ మంత్రులు, కార్పోరేషన్ మాజీ చైర్మన్లకు,సీనియర్ నేతలకు భాధ్యతలు ఇచ్చారు.దీంతో గులాబీ పార్టీ 30 నుంచి 35 మున్సిపాలిటీలు వస్తాయని ఆశించింది. తీరా ఎన్నికల ఫలితాల్లో 16 మున్సిపాలిటీలకు మాత్రమే పరిమితం అయింది.ఇక ఎవరికి మెజారిటీ రాకుండా హంగ్ ఫలితాలు వచ్చిన చోట మూడు లేదా నాలుగు బిఆర్ఎస్ పార్టీకి వస్తే ఫిగర్ 20 రీచ్ అయ్యే ఛాన్స్ ఉంది. ఇక గెలుస్తుందని అనుకున్న చోట హంగ్ ఫలితాలు వచ్చాయి. హంగ్ వచ్చిన మున్సిపాలిటీల్లో గెలిచిన వారిని కాపాడుకోవడం కోసం క్యాంపు రాజకీయాలు బిఆర్ఎస్ షురూ చేసింది.

ఇక రాష్ట్రంలో ఏడు మున్సిపల్ కార్పొరేషన్లకు ఎన్నికలు జరిగాయి.ఒక్కటి బిఆర్ఎస్ ఖాతాలో పడలేదు. రెండు చోట్ల బీజేపీ గెలుపొందింది.నాలుగు స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది.కొత్తగూడెం కార్పోరేషన్ లో హంగ్ ఫలితాలు వచ్చాయి. మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు వీరిద్దరూ ప్రచారం చేసిన మున్సిపాలిటీల్లో కొంత సానుకూల ఫలితాలు వచ్చాయి. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో నిరాశ తప్పలేదు. మరోవైపు ఫలితాల్లో ఉమ్మడి మెదక్ జిల్లా బిఆర్ఎస్ కు మంచి ఫలితాలు వచ్చాయి. గజ్వేల్, పటాన్ చెరు,దుబ్బాక నియోజకవర్గాల్లో గులాబీ పార్టీ హవా కొనసాగింది. ఇక సిరిసిల్లలో కేటీఆర్ తన పట్టును మరోసారి నిలుపుకున్నారు. ఇక నిజామాబాద్ జిల్లాల్లో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఓడిపోయింది. కరీంనగర్ లో మాజీ మంత్రి గంగుల కమలాకర్ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ ఓటమి తప్పలేదు. సూర్యాపేటలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డికి పట్టణ ఓటర్లు షాక్ ఇచ్చారు. హుజురాబాద్ లో పాడి కౌశిక్ రెడ్డి సిట్టింగ్ ఎమ్మెల్యే అయినా మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ పార్టీ ఓడింది. కోరుట్లలోను సేమ్ సీన్. సిట్టింగ్ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ శ్రమించినప్పటికీ ఫలితం దక్కలేదు.

ఏమైయినా ఫలితాలు మాత్రం షాకింగ్ కు గురి చేశాయి. దీంతో పాటు ఓవర్ కాన్ఫిడెన్స్ గులాబీ పార్టీని దెబ్బతీసిందనే చర్చ బిఆర్ఎస్ పార్టీ వర్గాల్లో జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీని తక్కువ అంచనా వేయడంతోనే ఫలితాలు రివర్స్ అయినట్లుగా తెలుస్తోంది.

# వైభవోపేతంగా శివరాత్రోత్సవాలు

- మహాన్యాస పూర్వక శతరుద్రాభిషేకం

జయభేరి, యాదగిరిగుట్ట, పిబ్రవరి 15:



తెలంగాణ ప్రసిద్ధి క్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి కొండపైన కొలువైన శ్రీపర్వత వర్ధినీ సమేత రామలింగేశ్వరాలయంలో శివరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం ఆలయంలో నిత్యహవనములు, శివపంచాక్షరీ



జపములు, నందీశ్వర పారాయణములు, పంచ సూక్త పఠనములు, మూలమంత్ర జపములు, వివిధ పారాయణములను పారాయణికులు గావించారు. శివరాత్రిని పురస్కరించుకొని సాయంత్రం శ్రీపర్వత వర్ధినీ సమేత రామలింగేశ్వర స్వామి వారికి శత రుద్రాభిషేకాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. పాలు, నీరు, పంచామృతాలు, తేనె, విభూతి మొదలైన పదార్థాలతో అర్చకుల వేదమంత్రోచ్చరణల మధ్య శత రుద్రాభిషేకం నిర్వహించారు. శివరాత్రి సందర్భంగా ఆలయంలో తెల్లవారుజాము నుంచే భక్తులు స్వామి వారి దర్శనార్థం తరలివచ్చారు. రామలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అభిషేకాలు చేశారు. భారీగా తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణమంతా ఓం నమఃశివాయ నామస్మరణతో మారుమ్రోగింది.

**పూజా కార్యక్రమాల్లో..**

యాదగిరిగుట్ట ఆలయ ఈవో భవానీ శంకర్,అనువంశిక ధర్మకర్త బి.నర్సింహ్మమూర్తి,ఆలయ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..**

శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. యాదగిరిగుట్టకు చెందిన యాదాద్రి సేవా సమితి, శ్రీవీరప్రతాప మారుతి భజన మండలి వారిచే భజన కార్యక్రమం,బ్రహ్మశ్రీ బాచంపల్లి సంతోష్‌కుమార్ శాస్త్రిచే శివపురాణంపై ప్రవచనం, జ్యోతి కూచిపూడి నాట్య ప్రదర్శన,ఒగ్గు శ్రీను బృందం ఒగ్గు కథ భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది.

**ఉత్సవాల్లో నేడు..**

శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా నేడు ఉదయం లక్ష బిల్వార్చన, రాత్రి శ్రీరామలింగేశ్వర స్వామి రథోత్సవం జరగనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# ఘనంగా శివరాత్రి వేడుకలు

- ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కుటుంబ సభ్యులు

జయభేరి, యాదగిరిగుట్ట :

యాదగిరిగుట్ట పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో శివరాత్రి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం శివరాత్రిని పురస్కరించుకొని తెల్లవారుజామున 4 గంటల నుంచే శివాలయాలకు భక్తులు పోటెత్తారు. యాదగిరిగుట్ట మండలంలోని యాదగిరిపల్లి,సైదాపురం, మాసాయిపేటతో పాటు తదితర గ్రామాలలోని శివాలయాలలో భక్తులు దర్శించుకొని ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహించారు. శివరాత్రిని పురస్కరించుకొని ఆలయాలను రంగు రంగుల విద్యుత్ దీపాలు, వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. ఈ సందర్భంగా పలుచోట్ల శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.రాత్రి జాగరణకు ప్రత్యేక ఏర్పాట్లు చేయగా భక్తులు పాల్గొని శివ నామ సంకీర్తనలు,భక్తి పాటలతో భజనలు చేయగా శివనామ స్మరణతో ఆలయ ప్రాంగణాలు మారుమ్రోగాయి.



**ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు..**

యాదగిరిగుట్ట మండల పరిధిలోని సైదాపురం గ్రామంలో కొలువైన వీరభద్ర స్వామి ఆలయంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, పాడి పంటలు బాగా పండాలని స్వామి వారిని వేడుకున్నట్లు బీర్ల అయిలయ్య తెలిపారు.

ఆయన వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## మహా శివరాత్రి విశేష పూజలు

జయభేరి, ఎల్బీనగర్ :

మన ప్రియతమ నాయకులు, ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డితో కలిసి పవిత్ర మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా మన మన్సూరాబాద్ డివిజన్, లెక్చరర్స్ కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఉన్న శివాలయాలలో నిర్వహించిన విశేష పూజా కార్యక్రమాలలో భక్తిపూర్వకంగా పాల్గొనడం జరిగింది. సహారా ఎస్టేట్స్, జడ్జెస్ కాలనీ, వీరన్నగుట్ట. ఈ సందర్భంగా భక్తులతో కలిసి ప్రత్యేక అభిషేకాలు, ఆరాధనలు నిర్వహించడమే కాకుండా, వారి క్షేమసౌఖ్యాల కోసం ప్రార్థనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, వివిధ విభాగాల నాయకులు, నాయకురాళ్ళు, కార్యకర్తలు, దేవాలయ కమిటీ వారు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

- 24న శ్రీ స్వామివారి ఎదుర్కోలు
- 25న తిరు కళ్యాణ మహోత్సవం
- 26న దివ్య విమాన రథోత్సవం 27 స్వామి వారి చక్రతీర్థ స్నానము

జయభేరి, యాదగిరిగుట్ట :



తెలంగాణ ప్రజల ఇలవేల్పు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 18వ తేదీ నుండి 28వ తేదీ వరకు 11రోజులపాటు ఘనంగా జరుపనున్నారు. అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తితో కలిసి యాదగిరిగుట్ట ఆలయ ఈవో భవాని శంకర్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. స్వస్తి వాచనంతో ప్రారంభం: ఈనెల 18వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు విశ్వక్సేన ఆరాధన, స్వస్తివాచనంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతాయి. 19వ తేదీ గురువారం ఉదయం 8 గంటలకు అగ్ని ప్రతిష్ట, 11 గంటలకు ధ్వజారోహణం, 20వ తేదీ శుక్రవారం మత్స్యావతార అలంకార సేవతో శ్రీ స్వామివారికి అలంకార సేవలు, వేదపారాయణాలు ప్రారంభం అవుతాయి. 24వ తేదీ మంగళవారం రాత్రి 8:45 గంటలకు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఎదుర్కోలు మహోత్సవం, 25వ తేదీ బుధవారం రాత్రి 9:30 గంటలకు శ్రీ స్వామివారి అమ్మవార్ల తిరు కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరుపనున్నారు... అలాగే 26వ తేదీ గురువారం రాత్రి 7:30 గంటలకు శ్రీ స్వామివారి దివ్య విమాన రథోత్సవం నిర్వహిస్తారు. 27వ తేదీ శుక్రవారం ఉదయం 9:30 గంటలకు మహా పూర్ణాహుతి...అలాగే విష్ణు పుష్కరిణిలో చక్ర తీర్థ స్నానం జరుపుతారు. 28వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు అష్టోత్తర శతఘటాభిషేకం ,రాత్రి 9 గంటలకు శృంగార డోలోత్సవం నిర్వహణతో వార్షిక ఉత్సవాలు పరిసమాప్తం అవుతాయి.



## మహాశివరాత్రి ప్రత్యేక పూజలు

జయభేరి, ఎల్బీనగర్ :

మహాశివరాత్రిని పురస్కరించుకొని చైతన్యపురి డివిజన్ ఫణిగిరి కాలనీలోని ముచ్కుందా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో, మన్సూరాబాద్ డివిజన్ జడ్జెస్ కాలనీలోని శివాలయంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్ గౌడ్ గారు, కొత్తపేట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు లింగాల కిషోర్ గౌడ్, మనసురాబాద్ డివిజన్ అధ్యక్షులు బుద్ద సత్యనారాయణ, హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు చెన్నగోని రవీందర్, నాయకులు బొగ్గారపు శరత్ చంద్ర, పోచబోయిన సురేష్ యాదవ్, చైతన్యపురి డివిజన్ మాజీ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, వెంకటాచారి, చెరుకు చిరంజీవి గౌడ్, బాబా యాదవ్, బాలకృష్ణ యాదవ్, కొండోజు శ్రీనివాస్, పాశం శ్రీకాంత్, నవీన్ చారి, కట్ట కృష్ణ ముదిరాజ్, రాహుల్ జైన్, సాయిదీప్, సాములేటి సాయి, రేణు గౌడ్, ఎర్ర శేఖర్, కొల్లూరి శ్రీనాథ్, గుడాల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 15 :



తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు దత్తాయిపల్లి, వేల్పుపల్లి, పల్లె పహాడ్, మాదాపురం, వేల్పు పల్లి గ్రామంలోని అతి పురాతన శివాలయాల్లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద బ్రాహ్మణులు వేద మంత్రోచరణాలతో కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు. భక్తులు కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించి అమ్మవారికి ఓడిబియ్యాన్ని సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. వేల్పుపల్లి గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణంలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు రమాకాంత్ శర్మ, రాఘవేందర్ శర్మ, మాజీ ఎంపీపీ పిన్నపురెడ్డి భూపాల్ రెడ్డి గుడిపాటి విజయసింహారెడ్డి, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ గుండా సిద్ధులు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, గుడిపాటి కరుణాకర్ రెడ్డి, శ్రీశైలం, కండోజు బ్రహ్మచారి, పిన్నపురెడ్డి సుధీర్ రెడ్డి, బరిగే ఆంజనేయులు, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, బొరెడ్డి మహిపాల్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ధర్మభిక్షం ఆశయ సాధనకు కృషి చేయాలి

జయభేరి, యాదగిరిగుట్ట, పిభ్రవరి15:

స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ పార్లమెంట్ సభ్యుడు ధర్మభిక్షం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గీత పనివారల సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కళ్లెం కృష్ణ అన్నారు. ధర్మభిక్షం 104వ జయంతిని పురస్కరించుకొని యాదగిరిగుట్ట పట్టణ పరిధిలోని గుండ్లపల్లి గౌడ సంఘంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళ్లెం కృష్ణ మాట్లాడుతూ.. భారత దేశంలో పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం గీతా పనివారల సంఘంను ఏర్పాటు చేసి, వారి హక్కులకు కల్పించడంలో ప్రముఖ పాత్ర పోషించాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, గౌడ సంఘం నేతలు గుండ్లపల్లి హరిబాబు, పచ్చిమట్ల నరేష్, దుశెట్టి హరిశంకర్, ఆరె లక్ష్మీనారాయణ, కొమ్మగాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలకు హృదయ పూర్వక ధన్యవాదాలు

- నాగులపల్లి గ్రామ పెద్దలు నందిమల రాములు గౌడ్



జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 15 :

మహాశివరాత్రి సందర్భంగా నాగులపల్లి గ్రామానికి సహాయ సహకారాలు అందించిన దాతలకు ధన్యవాదాలు తెలిపిన గ్రామ పెద్దలు రాములు గౌడ్. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గము ఫరూక్ నగర్ మండలం నాగులపల్లి గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా ఆలయానికి ఎస్ వి గ్రూప్ శరత్, విజయ్ పెయింటింగ్ కు సహాయ సహకారాలు అందించారు. అదే విధంగా ఆదివారం శివరాత్రి సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్ల కోసం దాతలు ఎస్ .సురేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఆవుల రవీందర్ రెడ్డి, భైరీ సుదర్శన్ రెడ్డి, చిలక మర్రి వెంకట్ రామ్ రెడ్డి, కంపెనీ శేఖర్, బోడాంపాటి శంకరయ్య, బోడంపాటి, శేఖర్,లు భక్తుల కోసం మంచి నీరు,పండ్లు, కార్పెట్లు అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పెద్దలు నందిమల రాములు గౌడ్, వెంకట్ రామ్ రెడ్డి, డాక్టర్ కంది ఆంజనేయులు, బోడంపాటి శేఖర్ గౌడ్, వార్డు సభ్యులు గోడల భౌరయ్య, వానరాసి స్వామి, మాజీ వార్డు సభ్యులు బన్నే కుమార్, కారోబార్ నరసింహ, యువత నాని, శరత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ కిట్టును అందజేస్తున్న సర్పంచ్ గణేష్

- యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



జయభేరి, గజ్వేల్, వర్గల్ ఫిబ్రవరి 15:

మండలంలోని తుంకి కల్స గ్రామంలో అంబేద్కర్ యూత్ యువకులకు ఆదివారం వాలీబాల్ కిట్‌ను గ్రామ సర్పంచ్ కొండగల్ల గణేష్ అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రీడలతో పాటు చదువులో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు కుక్కల శ్రీనివాస్, జొన్నాడ రాజు, మైలారం సహదేవ్, వంకకుమార్, నరసింహులు, కొండగల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ శ్రీరామలింగేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి



జయభేరి, గుడిపల్లి :

ప్రతి ఒక్కరూ శ్రీ శ్రీరామలింగేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గుడిపల్లి మండల కేంద్రంలో శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర ఈసందర్భంగా దేవరకొండ మాజీ శాసనసభ్యులు, నల్గొండ జిల్లా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంత లభిస్తుందని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెల్లుగూరి వల్లపు రెడ్డి,గ్రామ సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి,రాజేందర్ రెడ్డి,మునగాల అంజి రెడ్డి,అర్వపల్లి నర్సింహ, తోటకూరి పరమేష్,ఎర్ర యాదగిరి,ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## రామ్ రామ్ బంజారా సేవ సంఘ్

■ ఆధ్వర్యంలో భోగ్ బండర్

జయభేరి, దేవరకొండ :

రామ్ రామ్ బంజారా సేవ సంఘ్ ఆధ్వర్యంలో 287 సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా స్థానిక దేవరకొండ లోని సేవాలాల్ ఆలయంలో సేవాలాల్ కి ఇష్టం ఐన భోగ్ బండర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రామ్ రామ్ బంజారా సేవ సంఘ్ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మత మార్పిడికి వ్యతిరేకంగా, అహింస మార్గంలో గిరిజన, బంజారాలను ఎక్కతాటిపై నడిపించి, గో ప్రేమికుడిగా, జగదాంబ అమ్మ ప్రియా శిశుడు ఐన సేవాలాల్ మహారాజ్ జన్మోత్సవ సందర్భంగా ప్రభుత్వం ఫిబ్రవరి 15 ను సెలవు దీనంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ. దేవరకొండ నియోజకవర్గ గిరిజన, లంబాడా, ప్రజలందరికి మరొకసారి శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో రామ్ రామ్ బంజారా సేవ సంఘ్ కార్యకరిని, కమిటీ సభ్యులు,గిరిజన కుల పెద్దలు, దేవరకొండ పరిసర ప్రాంత గిరిజన నాయకులు, యువకులు అధికా సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమన్ని విజయవంతం చేసారు.

## అంగరంగ వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం

■ ఘనంగా శివరాత్రి వేడుకలు



జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలోని గుడి బావి దగ్గర ఉన్న పరమేశ్వరి దేవాలయంలో ఆదివారం పార్వతీపరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతి ఏడాది ఈ దేవాలయంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ వేడుకలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే సాంప్రదాయ రీతిలో ఈ కార్యక్రమాన్ని అశేష భక్త జనా జనావళి తిలకిస్తుండగా ఈ పవిత్ర ఘట్టాన్ని నిర్వహించారు. సాంప్రదాయ రీతిలో తలంబ్రాల ఘట్టాన్ని నిర్వహించి ఈ కళ్యాణ మహోత్సవాన్ని జరిపించారు. ఈ సందర్భంగా శివపార్వతులు అలంకరణలో భక్తకోటికి దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విశేష దినోత్సవం సందర్భంగా స్వామి యొక్క దేవాలయాన్ని రకరకాల విద్యుత్ బల్బులతో శోభాయమానంగా అలంకరించారు.

## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

■ వాసవి మాత ఆలయంలో స్పటిక లింగేశ్వర స్వామికి రుద్రాభిషేకం



జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఆదివారం మహా శివరాత్రి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేవాలయంలో ప్రతి ఏడాది మహా శివరాత్రి పర్వదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర వేడుకలను సాంప్రదాయ రీతిలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలోని స్పటిక లింగేశ్వర స్వామికి ఆలయ ప్రధాన అర్చకుడు తరిమల హరిశంకర శర్మ ఆధ్వర్యంలో రుద్రాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. స్వామివారికి భక్తులు పట్టు వస్త్రాలను సమర్పించారు. వివిధ పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్యవైశ్యులతో పాటు భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు మున్సిపాలిటీ చైర్మన్ ప్రమాణస్వీకారం

■ దేవరకద్ర మొదటి మున్సిపల్ చైర్మన్ గా దమయంతి గోవర్ధన్ రెడ్డి



జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మున్సిపాలిటీ చైర్మన్గా దమయంతి గోవర్ధన్ రెడ్డి సోమవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. దేవరకద్ర మున్సిపాలిటీ మొదటి చైర్మన్ గా ఆమె ఉదయం 11 గంటలకు స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రమాణం స్వీకారం చేయనున్నారు.

# అంగరంగ వైభవంగా నాగులపల్లిలో మహా శివరాత్రి వేడుక

■ భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తులు

■ భగవంతుని ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ ఉండాలన్న గ్రామ సర్పంచ్ నాల్లపురం రాధిక అశోక్ రెడ్డి

■ అందరూ కలిసి మెలిసి వచ్చే ఏడాది వరకు గ్రామం మరింత అభివృద్ధి చేద్దామన్న గ్రామ పెద్దలు నందిమల రాములు గౌడ్

■ అంగరంగ వైభవంగా మహా శివరాత్రి వేడుకలు నిర్వహించిన నాగులపల్లి గ్రామస్థులు



జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 15 :

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోనీ ఫరూక్ నగర్ మండలం నాగులపల్లి గ్రామంలో ఆదివారం శివాలయం భక్తులతో కిక్కిరిసి పోయింది. శివరాత్రికి ముందే ఆలయాన్ని నూతన పాలకమండలి సభ్యులు సర్పంచ్,గ్రామ పెద్దలు, దాతల సహకారంతో దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆహ్లాదకరమైన వాతావరణంగా ఆలయ ప్రాంగణంలో అన్ని ఏర్పాట్లు చేశారు.దర్శనానికి వచ్చే భక్తులకు పండ్లు, మంచి నీరు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాధిక అశోక్ రెడ్డి, గ్రామ పెద్దలు రాములు గౌడ్ మాట్లాడుతూ.... గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందడానికి పూర్తిస్థాయిలో ప్రజల విషయంలో అందరం కలిసికట్టుగా పనిచేస్తామని అన్నారు. గ్రామ ప్రజల ఆశీస్సులతో ఆలయాన్ని వచ్చే ఏడాదికి మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. గ్రామంలో ఉన్నటువంటి సమస్యల పైన ఇదివరకే దృష్టి సారించి అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు.



**పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేస్తాం..**

ఎన్నికల ఎప్పుడు మాత్రమే పార్టీలు. గెలుపోటంల తర్వాతఅభివృద్ధిపైమాదృష్టిఅనినాగులపల్లిరాజకీయ పార్టీల నాయకులు అన్నారు.ఎన్నికల అప్పుడు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి గెలుపు కోసం పని చేస్తాం.గ్రామ విషయానికి వస్తే అభివృద్ధికి ఆటంకాలు కలగకుండా అందరం కలిసికట్టుగా ఏకమై గ్రామ సంక్షేమం కోసం పనిచేస్తామని పేర్కొన్నారు.

**ఆలయానికి సహకరించిన దాతలు..**

ఆవుల రవీందర్ రెడ్డి, భైరి సుదర్శన్ రెడ్డి, చిలకమర్రి వెంకట్ రామ్ రెడ్డి, బోడంపాటి శేఖర్ గౌడ్, కంపెనీ శేఖర్, బోడంపాటి శంకరయ్యా, ఎస్ వి గ్రూప్ బిల్డర్స్ శరత్, విజయ్ లు ఆలయానికి పెయింటింగ్ సహకారం అందించారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలకు గ్రామ నాయకులు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగులపల్లి గ్రామ సర్పంచ్ నాల్లపురం రాధిక అశోక్ రెడ్డి, ఉప సర్పంచ్, గడిగెల సుమన్ గౌడ్, వార్డు సభ్యులు... గోడల భౌరయ్య, వానరాసి స్వామి,మాజీ ఉప సర్పంచ్ వేముల యాదయ్య, మాజీ వార్డు సభ్యులు గడిగెల పాండుగౌడ్,బన్నె కుమార్, గ్రామ పెద్దలు, నందిమల రాములు గౌడ్,నాల్లపురం గోపాల్ రెడ్డి, బైరి సుదర్శన్ రెడ్డి, మల్లా రెడ్డి,గ్రామ యువత; రామ్ రెడ్డి , ప్రశాంత్ చారి, సుధాకర్ రెడ్డి, సందీప్, కారోబార్ నరసింహ,సతీష్ రెడ్డి,సురేందర్, శ్రీకృష్ణ , మహేష్, గ్రామ సిబ్బంది వేముల కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా సమాజాన్ని చైతన్యం

జయభేరి, ఘట్కేసర్ :

GHMC ఘట్కేసర్ సర్కిల్ జై సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి అధ్యక్షులు మోతిలాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు ఉత్సవాల్లో పాల్గొన్న ఘట్కేసర్ మునిసిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, మాజీ బ్యాంకు డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి. ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ..గోర్ బంజారా సమాజ ఆరాధ్యదైవం, గొప్ప సామాజికమత సంస్కర్త, అహింసావాది. ఫిబ్రవరి 15, 1739న కర్ణాటకలోని శివగొండకొప్పలో జన్మించిన ఆయన, నిజాం పాలనలో బంజారాల హక్కుల కోసం పోరాడారు. పర్యావరణ రక్షణ, గోరక్షణ, మహిళా గౌరవాన్ని బోధించిన సేవాలాల్, వారి సాంప్రదాయాలను కాపాడారు. సంత్ సేవాలాల్ మహారాజ్ ఫిబ్రవరి 15, 1739న, కర్ణాటకలోని దావణగెరె జిల్లాలోని సుర్గొండన్‌కొప్పలో జన్మించారు. బంజారా (లంబాడా) సమాజానికి ఆయన గురువు, ఆరాధ్య దైవం. అహింస, ప్రకృతిని గౌరవించడం, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా సమాజాన్ని చైతన్యం చేశారు. గ్రామాల నుండి దూరంగా ప్రకృతి ఒడిలో (తండాలలో) ప్రశాంతంగా జీవించాలని బోధించారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 15న తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో ఆయన జయంతిని బంజారాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని మహారాష్ట్రలోని వాషిం జిల్లాలోని పోహరాదేవి క్షేత్రం బంజారాల "కాశీ"గా పరిగణించబడుతుంది, ఇక్కడ సేవాలాల్ మహారాజ్ సమాధి ఉంది. సేవాలాల్ మహారాజ్ బోధనలు నేటికీ బంజారా సంస్కృతికి మరియు జీవన విధానానికి దిశానిర్దేశం చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, లంబాడిలు తదితరులు పాల్గొన్నారు.



# మహాశివరాత్రి వేడుకలు

జయభేరి, దేవరకొండ :




దేవరకొండ వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ గ్రేటర్ దేవరకొండ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఉదయం 6గంటలకు అభిషేక కార్యక్రమం నిర్వహించి అనంతరం దేవాలయం విచ్చేసిన భక్తులకు పండ్లు ప్రసాదం వితరణ కార్యక్రమం నిర్వహించారు. గాజీ నగర్ రోడ్డులో గల శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర స్వాముల దేవస్థానం మఠం బండ దేవాలయం లో కళ్యాణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాతలుగా శ్రీ బండారు అశోక్ ధర్మపత్ని శ్రీమతి శోభా లు మండప నిర్మాణం అన్న ప్రసాద దాతలుగా ఆలయ ప్రధాన కార్యదర్శి పందిరి వెంకన్న ధర్మపత్ని జ్యోతి పట్టు వస్త్రాలు స్వాముల వారికి అందించి కళ్యాణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కళ్యాణ కార్యక్రమంలో అధ్యక్షులు సంమడం జయరాములు, కోశాధికారి మునిని వేణు ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ చేపూరి బ్రహ్మచార్యులు ఉమామహేశ్వర కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. దేవస్థానమునకు వచ్చిన భక్తులు పుస్తె మెట్టెలు తలంబ్రాలు స్వామివారికి అందజేసి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని అంగరంగ వైభవంగా జరిగిన అభిషేకం కార్యక్రమంలో నిమగ్నులై తీర్థ ప్రసాదం మహా అన్నదానం స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులైనారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కడారి అంజయ్య యాదవ్ సమ్మడం జయరాములు ప్రధాన కార్యదర్శి పందిరి వెంకన్న జ్యోతి కోశాధికారి మునిని వేణు వాసవి క్లబ్ అధ్యక్షులు ఆతుకూరి ఆంజనేయులు వాసవి క్లబ్ కార్యదర్శి బెల్దే రవీందర్ వాసవి వనిత క్లబ్ ప్రధాన కార్యదర్శి బెజవాడ మల్లేశ్వరి కోశాధికారి ఆలంపల్లి శిరీష వాసవి క్లబ్ డిస్టిక్ ఉప కోశాధికారి ఆలంపల్లి పద్మ బండారు అశోక్ శోభా రాపోలు మల్లికా తదితరులు పాల్గొన్నారు.

# మన్యంకొండలో ఘనంగా వెంకటేశ్వర స్వామి శేష వాహన సేవ

■ సాంప్రదాయ రీతిలో స్వామివారి ఊరేగింపు

■ అలంకరణలో దర్శనమిచ్చిన స్వామి వారు

జయభేరి, దేవరకద్ర :





మహబూబ్ నగర్ జిల్లా లోని ప్రధాన దేవాలయమైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి శేష వాహన సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి శనివారం రాత్రి తిరుచ్చి సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అయితే విశేష దినోత్సవం పురస్కరించుకొని స్వామివారి శేష వాహన సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ పవిత్ర పూజా కార్యక్రమాన్ని సాంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శోభాయమానంగా అలంకరించిన శేష వాహనంపై స్వామివారిని గర్భగుడి నుండి దేవస్థానం నందు ఉన్న మండపం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. పురోహితుల వేదమంత్రాలు సన్నాయి వాయిద్యాలు, భక్తుల హరినామశ్చరణ, కాగడాల వెలుతురు మధ్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అక్కడ దేవస్థానం చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ ఆధ్వర్యంలో పలు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అశేష జనావళి తిలకిస్తుండగా ఈ పవిత్ర పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వివిధ పూజా కార్యక్రమాలను కూడా నిర్వహించారు. అనంతరం స్వామి వారిని శేష వాహనంపై గర్భగుడిలోకి తీసుకెళ్లి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. శేష వాహనపై స్వామివారు దేవస్థానం పురవీధుల గుండా ఊరేగుతో అలంకరణలో భక్తకోటికి దర్శనం ఇచ్చారు. స్వామివారిని రకరకాల ఆభరణాలు, పూలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్,వంశపారంపర్య ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ, ప్రధాన పూజారులు రాజేష్, నరసింహయ్య, ఈఓ శ్రీనివాసరాజు, పర్యవేక్షకుడు నిత్యానంద చారి లతోపాటు దేవస్థానం పాలకమండలి సభ్యులు, పూజారులు, సిబ్బంది, వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రగతినగర్ చెరువు మహరదశ

■ చెత్త వేయకుండా 1.5 కిలోమీటర్ల మేర హైడ్రా ఫెన్సింగ్

జయభేరి, కుత్బుల్లాపూర్ :

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ ప్రగతినగర్ చెరువు అభివృద్ధికి హైడ్రా కృషి చేస్తోంది. చెరువులో దుర్గంధం వెదజల్లుతున్న పూడికను ఇటీవల తొలగించింది, ఇప్పుడు చెత్త వేయకుండా రోడ్డు పోడవునా ఫెన్సింగ్ వేసింది. చెరువు మధ్యలో ఉన్న రోడ్డు పొడవునా చికెన్, మాంసం, చేపల విక్రేతలతో పాటు.. బయట దుకాణ దారులు కూడా వ్యర్థాలను పడేస్తున్నారని హైడ్రా కు స్థానికులు ఫిర్యాదు చేశారు. జంతు వ్యర్థాలను ఇలా డంప్ చేయడం వల్ల దుర్వాసన వస్తోందని పేర్కొన్నారు. ఈ ఫిర్యాదుల నేపథ్యంలో హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు ముందు అక్కడ పేరుకుపోయిన జంతు వ్యర్థాలను హైడ్రా అధికారులు తొలగించారు.

ఇలా 145 లారీల వరకూ పేరుకుపోయిన చెత్తను క్లియర్ చేశారు. అక్కడ వ్యర్థాలను వేస్తున్న దుకాణ దారులకు ప్రత్యామ్నాయ స్థలాన్ని చూపించి ఖాళీ చేయించారు. చెరువు మధ్యలో ఉన్న రోడ్డు మార్గాన వెళ్తూ చెత్త విసిరేయడానికి అవకాశం లేకుండా 10 మీటర్ల ఎత్తులో హైడ్రా ఫెన్సింగ్ వేశారు. కిలోమీటరున్నర మేర ఫెన్సింగ్ వేసి వ్యర్థాలు చెరువులో పడకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. చెరువులో మురుగు నీరు కలవకుండా.. అభివృద్ధి పనులు త్వరలో హైడ్రా చేపట్టనుంది.

**ఆక్రమణలు తొలగడంతో రాకపోకలు సులభం**

కూకట్‌పల్లి ప్రగతినగర్‌లను కలుపుతూ చెరువు మధ్యలోంచి వేసిన రహదారిపై ఇరువైపులా ఉన్న ఆక్రమణలు తొలగడంతో ఆయా ప్రాంతాల్లో నివసిస్తున్న లక్షలాది మంది ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ట్రాఫిక్ ఇబ్బంది తొలగిందని.. రాకపోకలు ఎంతో సులభం అయ్యిందని పేర్కొన్నారు. భారీయెత్తున్న రోడ్డుకు ఇరువైపులా వేసిన చెత్తను తొలగించడంతో దుర్గంధం తగ్గిందన్నారు. ఒకప్పుడు పక్షుల కిలకిలరావాలతో.. వలసపక్షుల విడిదితో ఆహ్లాదంగా ఉన్నప్రగతినగర్ (అంబీర్) చెరువుకు హైడ్రా పూర్వ వైభవం తీసుకురావాలని పలువురు ఈ సందర్భంగా హైడ్రాను కోరారు. హైడ్రా చర్యలకు మద్దతు ప్రకటించారు. చెరువులో మీటర్లకొద్దీ ఉన్న పూడికను తొలగించి.. మురుగు నీరు కలవకుండా డైవర్ట్ చేయడం, ఎస్టీపీలు ఏర్పాటు చేయాలని కోరారు. వెంటనే ఈ చెరువు అభివృద్ధి పనులు చేపట్టాలని హైడ్రాను కోరారు. నగరంలో ఇతర చోట్ల అభివృద్ధి చేసిన మాదిరే ప్రగతినగర్ చెరువు రూపురేఖలను కూడా మార్చాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.




# శివపార్వతుల రథోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

■ నేడు రథం పై శివపార్వతుల ఊరేగింపు

జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం గద్దె గూడెంలో సోమవారం తెల్లవారుజామున జరుగు శివపార్వతుల రథోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈనెల 14న శివుడి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. అందులో భాగంగానే ఉత్సవాలలోని ప్రధాన ఘట్టమైన రథోత్సవాన్ని నిర్వహించనున్నారు. దీనికి గాను స్వామివారి రథానికి రంగులు వేసి ముస్తాబు చేశారు. గ్రామంలో ప్రతి ఏడాది స్థానిక శివాలయంలో శివుడి మహోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా స్వామివారి ఉత్సవాలకు గ్రామస్తులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో శివాలయం నుండి దేవస్థానంలోని ఆంజనేయస్వామి దేవాలయం వరకు రథ ఊరేగింపు నిర్వహించానున్నారు. దీనికిగాను దేవాలయం వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉత్సవాలను పురస్కరించుకొని శివాలయాన్ని రంగురంగుల విద్యుత్ బల్బులతో శోభాయ మానంగా అలంకరించారు. ఈ రథోత్సవానికి గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారు.







## కౌకుంట్లలో శివలింగానికి అభిషేకం

జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఆదివారం శివరాత్రి సందర్భంగా శివలింగానికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్చక స్వామి మఠం సురేష్ స్వామి ఆధ్వరంలో ఈ పూజా కార్యక్రమాన్ని సాంప్రదాయ రీతిలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో సోమవారం గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 287 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహబూబ్ నగర్ గిరిజన ఉద్యోగుల సంఘం మరియు సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సద్గురు సేవాలాల్ మహారాజ్ దేవాలయాన్ని వారు సందర్శించి ఈ వేడుకలను నిర్వహించినట్లు జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు కే. శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ లోని క్లాక్ టవర్ నుండి అయ్యప్ప గుట్ట శ్రీ సద్గురు సేవాలాల్ దేవాలయం వరకు శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ శోభాయాత్ర ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో గిరిజన యువతి, యువకులు, గిరిజన బిడ్డలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ గిరిజన ఆరాధ్య దైవం అయిన శ్రీ సేవాలాల్ మహారాజ్ 287 జయంతిని ఘనంగా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గిరిజనుల ఐక్యత కోసం, గిరిజనులను ఏకతాటికి తీసుకొని రావడం కోసం శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ చాలా కృషి చేశారన్నారు. యావత్ భారత దేశంలో ఉన్న గిరిజన బిడ్డలందరూ ఐక్యంగా ఉండడం కోసం శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆరాధ్య దైవంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గంగారం, ప్రధాన కార్యదర్శి సుభాష్ రాథోడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కే.శంకర్, అసోసియేటర్ అధ్యక్షుడు గంగ్యానాయక్, సలహాదారుడు దశరత్ నాయక్, సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు గోవర్ధన్ నాయక్, జిల్లా గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షుడు రవి రాథోడ్, మరియు గిరిజన నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో సరోజ్ రెడ్డి



జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని మదనాపురం మండలం దుప్పల్లి తండాలో సోమవారం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287 జయంతి వేడుకల్లో హైకోర్టు న్యాయవాది,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మందడి సరోజ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవాలాల్ చిత్రపటానికి పూలమాలవేసి భోగ్ బండార్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అలాగే బంజారా ప్రీమియర్ లీగ్ లో గెలుపొందిన వారికి సరోజ్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తండా పెద్దలు, వార్డు సభ్యులు, యువకులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తీర్థయాత్రకు వెళ్లి వచ్చేసరికి... రిటైర్డ్ లైన్‌మెన్ ఇంట్లో చోరీ

జయభేరి, మధురవాడ :

తీర్థయాత్రలకు వెళ్లి తిరిగి వచ్చేసరికి ఓ రిటైర్డ్ లైన్‌మెన్ ఇంట్లో చోరీ జరిగిన ఘటన పీ.ఎం.పాలెం క్రైమ్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం...మధురవాడ శివశక్తినగర్ రోడ్డు వివేకానంద కాలనీలో నివసిస్తున్న విశ్రాంత లైన్‌మెన్ బొడ్డేటి అప్పలరాజు (62) ఈనెల 2వ తేదీన కుటుంబ సభ్యులతో కలిసి తీర్థయాత్రలకు వెళ్లారు. శనివారం (14వ తేదీ) ఉదయం యాత్ర ముగించుకుని ఇంటికి చేరుకోగా ఇంటి తాళాలు పగులగొట్టి ఉండటం గమనించి షాక్‌కు గురయ్యారు. ఇంటి లోపలికి వెళ్లి పరిశీలించగా బీరువాలో భద్రపరిచిన సుమారు 21 తులాల బంగారం మరియు రూ.6 లక్షల నగదు దొంగలు అపహరించినట్లు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పీ.ఎం.పాలెం క్రైమ్ సీఐ బి.ఎస్.ఎస్. ప్రకాష్ పర్యవేక్షణలో ఎస్.ఐ. సూర్యప్రకాష్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీమ్ సహాయంతో వేలిముద్రలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు,




## నూతన సర్పంచులకు సన్మానోత్సవం

జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 15 :

తుర్కపల్లి మండలంలో నూతనంగా గెలిచిన సర్పంచుల ఈసీఐఎల్ లోని కోరల్ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జ్ఞాపకతో పాటు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుర్కపల్లి మండలానికి అతి చేరువలో ఉన్న ఈసీఐఎల్ లోని 50 పడకల మహిళలు, పిల్లల కు అన్ని రకాల వైద్య సేవలు అందించే కోరన్ హాస్పిటల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోరెడ్డి మహిపాల్ రెడ్డి, దత్తాయిపల్లి సర్పంచ్ జేరిపోతుల కర్ణాకర్, గోపాలపురం సర్పంచ్ పుట్ట సాయిలు, రామోజీ నాయక్ తండా సర్పంచ్ సతీష్‌కుమార్, నాగాయ పల్లి సర్పంచ్ రాజశేఖర్ పాల్గొన్నారు.


## ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 15 :

తుర్కపల్లి మండలం గొల్లగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని మద్రికుంట తండాలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తండావాసులు సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి భక్తితో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె పహాడ్ మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి, గొల్లగూడెం సర్పంచ్ ధరావత్ రమేష్‌నాయక్ లు మాట్లాడుతూ ఈరోజు బంజారా సమాజానికి ఆధ్యాత్మిక గురువు, గొప్ప సంఘసంస్కర్త శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. సేవాలాల్ మహారాజ్ కేవలం ఆధ్యాత్మికవేత్త మాత్రమే కాదని ఆయన ఆ కాలంలోనే సమాజంలో ఉన్న మూఢనమ్మకాలు, అజ్ఞానాన్ని తొలగించడానికి కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుంటి శ్రీశైలం, ఉప సర్పంచ్ బబ్బురి సాయి, వార్డు సభ్యులు గూడ రాజిరెడ్డి, ధరావత్ రాజేందర్, ధరావత్ మైన, పాంగళ హేమలత, బబ్బురి మహేష్, కుక్కుట్ల వెంకటేశం, ధరావత్ సంతోష్, ధరావత్ శివ, సాయి కుమార్, అమరేందర్, జూపల్లి కనకరాజు, భాస్కర్ పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు



జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 15 :


తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలోని అతి పురాతనమైన మహిమగల శివాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివలింగానికి అభిషేకాలు, రుద్రాభిషేకం బిల్వార్చన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాంగల పవనిత బాలకృష్ణ, ఉప సర్పంచ్ రాగుల లతా మహేష్, వార్డు సభ్యులు ఫతేపురం మహేందర్, జాగిల్లపురం మహేష్, దాసరి గురు బలరాజు, మంత్రి బాగులు, జూపల్లి గౌరీనాథ్, జూపల్లి కనకరాజు, దాసరి శ్రీశైలం, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుక




జయభేరి, చింతపల్లి, ఫిబ్రవరి 15 :

చింతపల్లి క్రాస్ రోడ్డు అంబేద్కర్ స్టాచ్ వద్ద ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎర్ర జగన్ 56వ జన్మదినం సందర్భంగా పుట్టినరోజు వేడుకను పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు ప్రచార సమితి జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగుల వెంకటేష్ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి వింజమూరు కృష్ణయ్య గోవింద గిరి గోవింద్ రవి కంబాలపల్లి రామకృష్ణ భావండ్లపల్లి చెన్నయ్య కొప్పుల శీను శెట్టి మల్ల ప్రశాంత్ కొప్పుల శీను ఎర్ర వెంకటయ్య భోగరాజు మధు ఏర్పుల డవలయ్య వార్డ్ మెంబర్ నల్ల సైదులు సిద్ధిక్ బాబా గార్లపాటి వెంకటయ్య సిద్ధే కృష్ణయ్య శెట్టిపల్లి నాగరాజు బినమోనీ భిక్షం మాసాని పెద్దయ్య కురుమేటి పెంటయ్య పాలేటి యాదయ్య పల్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.




# మ్యాజికల్ కథల్ని సృష్టిద్దాం

అగ్ర కథానాయకుడు రామ్‌చరణ్ 'పెద్ది' సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నది. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకటసతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 30న పానిండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ సినిమాపై దేశవ్యాప్తంగా అంచనాలు నెలకొని ఉన్న విషయం తెలిసిందే. ఇదిలావుంటే.. ఆదివారం చిత్ర దర్శకుడు బుచ్చిబాబు సాన పుట్టిన రోజు సందర్భంగా సినీ పరిశ్రమ నుంచి అనేకమంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అయితే.. వాటన్నింటిలో హీరో రామ్‌చరణ్ షేర్ చేసిన సందేశం ఆసక్తిని రేకెత్తించడమే కాక, చర్చనీయాంశమైంది. 'నా 'పెద్ది' కెప్టెన్ బుచ్చిబాబు సానా గారికి హ్యాపీ బర్త్‌డే. సెట్స్‌పై ప్రతి రోజూ మీరు చూపించే ప్యాషన్, డీటైలింగ్, రూటెడ్ స్టోరీటెల్లింగ్ ఎంతో ఎన్‌స్పైరింగ్‌గా ఉంటుంది. మనం కలిసి ఇంకా ఎన్నో మ్యాజికల్ కథల్ని సృష్టిద్దాం. ఈ ఏడాది మీ కష్టానికి తగిన గుర్తింపు రావాలని కోరుకుంటున్నా' అంటూ శుభాకాంక్షలు తెలిపారు రామ్‌చరణ్. దీనిపై బుచ్చిబాబు స్పందిస్తూ.. 'మీ ఆప్యాయతకు హృదయపూర్వక ధన్యవాదాలుసార్.. ఈ ప్రయాణంలో ప్రతిరోజూ మీ నుంచి కొత్తగా ఏదో ఒకటి నేర్చుకుంటున్నానుసార్. ఇది నాకు విలువైన అనుభవం. ఎడిట్ రూమ్‌లో చూస్తున్న ప్రతిసారీ మీ నటన నన్ను మంత్రముగ్ధుడ్ని చేస్తూనే ఉంది. 'పెద్ది'గా కొన్నేళ్లు మీరు ప్రేక్షకులకు గుర్తిండిపోతారు. నాపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించినందుకు మీకు కృతజ్ఞుడ్ని. థ్యాంక్యూ సోమచ్ మై డియరెస్ట్ చరణ్ సార్.. లవ్‌యూ..' అని పేర్కొన్నారు. ఇదిలావుంటే.. 'పెద్ది' లొకేషన్‌లో బుచ్చిబాబు సానా బర్త్‌డే వేడుక ఘనంగా జరిగింది. టీమ్ అంతా ఆయనకు శుభాకాంక్షలందించారు.

# ఆదర్శకుటుంబం కోసం భారీ ఇల్లు?



వెంకటేశ్ హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో ఇప్పటివరకూ సినిమా రాలేదు. కానీ వెంకీ నటించిన రెండు సినిమాలకు త్రివిక్రమ్ మాటల రాశారు. ఆ రెండూ వెంకటేశ్ కెరీర్‌లోనే ప్రత్యేకంగా నిలిచాయి. అవే.. నువ్వునాకు నచ్చావ్, మల్లీశ్వరి. తెలుగురాష్ట్రాల్లో ఈ సినిమాలను ఇష్టపడని ఆడియన్ ఉండరు. నిజానికి కూడా త్రివిక్రమ్ డైలాగ్‌ని వెంకటేష్ చెప్పినంత టైమింగ్‌లో ఏ హీరో చెప్పలేదన్నది నిజం. అందుకే.. ఇప్పుడు త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకటేశ్ సినిమా వస్తుందంటే, ఆ హీరో ఫ్యాన్, ఈ హీరో ఫ్యాన్ అని కాకుండా, అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. 'ఆదర్శ కుటుంబం' పేరుతో రూపొందుతున్న ఈ సినిమాను వేసవిలో విడుదల చేయాలనే లక్ష్యంతో త్రివిక్రమ్ ముందుకెళ్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోలో ఈ సినిమా కోసం ఓ భారీ ఇంటి సెట్‌ను నిర్మిస్తున్నారు. ఈ సెట్‌లో కీలకమైన సన్నివేశాలను షూట్ చేస్తారట. ఈ నెల నాలుగోవారం నుంచి ఈ ఇంట్లో షూటింగ్ మొదలవుతుంది. ఈ షూట్ అనంతరం పాటల చిత్రీకరణ నిమిత్తం చిత్రబృందం విదేశాలకు వెళ్లనున్నది. హారికా అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఈ సినిమా రూపొందుతున్న విషయం విదితమే.



# ఫ్లాపులున్నా అందం ఉన్నా..

తొలి సినిమాలోనే రొమాంటిక్ సీన్స్ లో దుమ్మురేపింది. ఆకాష్ పూరి హీరోగా నటించిన ఈ సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు. ఆతర్వాత లక్ష్య అనే సినిమా చేసింది కానీ ఈ సినిమా ఫ్లాప్ అయ్యింది. కానీ ఈ అమ్మడికి ఆఫర్స్ ఆగలేదు. వైష్ణవ్ తేజ్ తో రంగ రంగ వైభవంగా, అలాగే పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ హీరోగా నటించిన బ్రో సినిమాలో చేసింది. కానీ ఆ సినిమా కూడా అంతగా ఆకట్టుకోలేకపోయింది. మొన్నామధ్య సింగిల్ అనే సినిమా చేసింది. శ్రీవిష్ణు హీరోగా నటించిన సింగిల్ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాతో కేతిక అకౌంట్ లో మొదటి హిట్ పడింది. కానీ ఈ అమ్మడి ఆతర్వాత ఆశించిన స్థాయిలో అవకాశాలు మాత్రం రావడం లేదు. నితిన్ సినిమాలో స్పెషల్ సాంగ్ లో కనిపించింది. అందంతో కవ్విస్తున్నా ఈ చిన్నదానికి మాత్రం ఆఫర్స్ రావడం లేదు.. ప్రస్తుతం కొత్త సినిమా ఏది అనౌన్స్ చేయలేదు కేతిక. ఇప్పుడు ఈ అమ్మడు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటుంది. ప్రస్తుతం కేతిక చేతిలో సినిమాలు ఏవి లేవు. కానీ సోషల్ మీడియాలో ఈ ముద్దుగుమ్మ ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానుల ను ఆకట్టుకుంటుంది. ఈ అమ్మడి ఫోటోలకు మంచి క్రేజ్ ఉంది.



# బాత్రూమ్ వీడియో షేర్ చేసిన హీరోయిన్..

మొన్నామధ్య ఓ హీరోయిన్ బాత్రూం వీడియో నెట్టింట చక్కర్లు కొట్టింది. అయితే ఈ వీడియోను కావాలనే వైరల్ చేశారట. ఇంతకూ ఆ హీరోయిన్ ఎవరు.? ఆ కథ ఏంటి.? అనేది చూద్దాం.! ఆమె మరెవరో కాదు బాలీవుడ్ హాట్ బ్యూటీ ఊర్వశి రౌతేలా. ఈ అమ్మడు తెలుగులో చిరంజీవి నటించిన వాల్తేరు వీరయ్య, బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ అమ్మడు. కాగా 2024 జులై లో ఊర్వశి బాత్రూం వీడియో ఒకటి నెట్టింట చక్కర్లు కొట్టింది. ఊర్వశి రౌతేలా బాత్రూం వీడియో సోషల్ మీడియాలో లీక్ అయ్యింది. ఈ వీడియోలో ఆమె బాత్రూం లో బట్టలు విప్పుతూ కనిపించింది. అది చూసి అంతా షాక్ అయ్యారు. ఇంత ఓపెన్ గా బాత్రూం వీడియోను సోషల్ మీడియా షేర్ చేసిందేంటి అంటూ అందరూ మాట్లాడుకున్నారు. ఇలా ప్రైవేట్ వీడియోను ఇలా సోషల్ మీడియాలో పెట్టేసింది అంటూ మండిపడ్డారు. అసలు ఈ అమ్మడు ఇలా తన బాత్రూం వీడియోను సోషల్ మీడియాలో ఎందుకు షేర్ చేసింది.? అని అంతా ఆశ్చర్యపోయారు. దాని పై ట్రోల్స్ రావడంతో ఊర్వశి దాని పై స్పందించింది.. తన ప్రైవేట్ వీడియో కాదు అని చెప్పుకొచ్చింది. ఇది 'ఘుస్పైతియే' సినిమాలోని సన్నివేశం. ఆ సినిమాలో తాను ఇలా బాత్రూం లో బట్టలు విప్పే సన్నివేశం ఉందని ఊర్వశి తెలిపింది. 2018లో విడుదలైన హేట్ స్టోరి 4 లో ఓ సాంగ్ కోసం ఇలా కొన్ని బాత్రూం సీన్స్ షూట్ చేశారు. ఆ వీడియోనే సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ వీడియో ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది.

# ఏంటి భయ్యా అంత మాట అన్నావ్..!!

## నా సినిమా వాళ్ల సినిమాలా కాదన్నా నిఖిల్



యంగ్ హీరో నిఖిల్ వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ సినిమాలు చేస్తూ మెప్పిస్తున్నాడు. కంటెంట్ ఉన్న కథలను ఎంచుకుంటూ హిట్స్ అందుకుంటున్నాడు నిఖిల్. ఈ యంగ్ హీరో చివరిగా కార్తికేయ 2 సినిమాతో హిట్ అందుకున్నాడు. ఇక ఇప్పుడు స్వయంభు అనే సినిమాతో రాబోతున్నాడు. ఈ కుర్ర హీరో ఇప్పుడు తన ప్రతిష్టాత్మక 20వ చిత్రం'స్వయంభు'తో ప్రేక్షకులను అలరించబోతున్నారు. భారీ స్థాయిలో నిర్మించబడిన ఈ హిస్టారికల్ యాక్షన్ ఎపిక్‌కి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ఎప్పటినుంచో జరుగుతుంది. ఇటీవలే షూటింగ్ ను పూర్తి చేసుకున్న స్వయంభు త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానింది.

అప్పుడు అంట్లు తోమింది.. కట్ చేస్తే నటిగా సూపర్ క్రేజ్.. రాజకీయాల్లోనూ తోపు ఈమె

ఇక ఈ సినిమాలో అందాల భామలు సంయుక్త, నభా నటేష్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్ పై భువన్, శ్రీకర్ నిర్మించారు. ఠాగూర్ మధు సమర్పిస్తున్నారు. టాప్ క్లాస్ నిర్మాణ విలువలు, పవర్ ఫుల్ పాన్‌ఇండియా విజన్‌తో వస్తున్న స్వయంభు నిఖిల్ కెరీర్ లో వన్ ఆఫ్ ది బెస్ట్ సినిమాగా నిలుస్తుందని అంటున్నారు చిత్రయూనిట్. ఇదిలా ఉంటే ఇటీవలే ఈ సినిమా టీజర్ ను విడుదల చేశారు. ఈ టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ టీజర్ మెప్పించినప్పటికీ.. కొందరు టీజర్ క్వాలిటీ పై అసంతృప్తి వ్యక్తం చేశారు. క్వాలిటీ మిస్ అయ్యిందని.. హెచ్ డీ క్వాలిటీ రిలీజ్ చేయండి అంటూ కామెంట్స్ చేశారు. టెక్నీకల్ ఇష్యు వల్లే టీజర్ క్వాలిటీ తగ్గిందని చిత్రయూనిట్ చెప్పుకొచ్చింది. అలాగే ఇప్పుడు HDR క్వాలిటీతో టీజర్‌ను మళ్లీ రీఅప్‌లోడ్ చేశారు.

దీని పై హీరో నిఖిల్ స్పందిస్తూ సోషల్ మీడియాలో ఇలా రాసుకొచ్చాడు. యూట్యూబ్ ఎందుకు ఇలా గ్లిచ్ చేస్తుంది భయ్యా అని నిఖిల్ రాసుకొచ్చాడు. అలాగే ఇటీవల విడుదలైన కొన్ని సినిమాల్లా మా 'స్వయంభు' సినిమాలో ఎలాంటి ఏఐ వాడలేదు అని పోస్ట్ షేర్ చేశాడు నిఖిల్. దాంతో నిఖిల్ ఎవరిని ఉద్దేశించి ఆ పోస్ట్ షేర్ చేశాడు.? అంటూ నెటిజన్స్ ఆలోచనలో పడ్డారు. అయితే కొంతమంది రాజా సాబ్ అని అంటుంటే మరికొంతమంది రీసెంట్‌గా విడుదలైన నాగబంధం సినిమాపై అని అంటున్నారు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**